నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 14 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# కావలిలో మారిపోయిన వాతావరణం



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల రాష్ట్రంలో ఎండ వేడిమి విపరీతంగా పెరుగుతుంది. సుమారు ఈ సంవత్సరం ఎండాకాలం 52 డిగ్రీలు దాటునున్నట్టు వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే కావలి పట్టణంలో ఆదివారం సాయంకాలం ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చేసుకొని విపరీతమైన ఈదురు గాలులతో నల్లగా మబ్బు కమ్ముకోవడంతో పట్టణ ప్రజలు కొంచెం ఆందోళన గురయ్యారు. కావలి పట్టణంలో ఇటీవల కట్టిన ఫ్లెక్సీలు పూర్తిగా పడిపోయాయి.

# జై శ్రీరాం.. జై హనుమాన్



## అత్యంత శోభాయమానంగా
## హనుమాన్ శోభాయాత్ర

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరంలో కాషాయ దళం కదం తొక్కుతూ జైశ్రీరామ్ జై వీర హనుమాన్ అంటూ హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నగరంలోని ఏసీ స్టేడియం నుండి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభంలో బాల బాలికలకు రామలక్ష్మణ వేషధారణలో ప్రత్యేక వాహనంపై ఊరేగుతూ ప్రత్యేక ఆకర్షణగా వాహనం ముందుకు సాగుతూ వెళ్ళింది. హిందూ బంధువులు అందరూ శోభాయాత్రలో భారీగా పాల్గొన్నారు. మహిళలు భారీగా తరలి వచ్చి ఉత్సాహంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుండి ప్రారంభమై, కెవిఆర్ పెట్రోల్ బంకు జిల్లా కోర్టు గాంధీ బొమ్మ ఏసీ సెంటర్ ఆత్మకూరు బస్టాండ్ మీదగా స్టోన్ హౌస్పేటలోని ఆర్ఎస్ఆర్ ఎంసి హైస్కూల్ వరకు కొనసాగింది. కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక నాయకులు మహేష్, నాగ శ్రీనివాసులు, కాకు మురళిరెడ్డి, బిజెపి నాయకులు పి.సురేందర్ రెడ్డి. జి.భరత్ కుమార్ యాద వ్, కర్నాటి ఆంజనేయరెడ్డి, చిలకా ప్రవీణ్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిని, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, బజరంగదళ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.







### సూపర్ సిక్స్ పథకాలతో
# ప్రజలను మోసం చేసిన టీడీపీ

**కావలిలో అరాచక పాలన సాగుతోంది..**
**ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు కలిసి జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాలు, ప్రస్తుతం కావలిలో జరుగుచున్న అవినీతి, అక్రమాలు ప్రజలు చమరగీతం పాడుతారని తెలిపారు. కావలి పట్ట ణంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా సన్నగిల్లిపోయిందని, అధికార పార్టీ ఎవరి మీద కేసులు పెట్టమంటే వారి మీద కేసులు పెట్టడానికి సిద్ధమ వుతుంది కానీ, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని తెలిపారు. అలాగే కావలి పట్టణంలో వైసీపీ ప్రభుత్వ కాలంలో 123 ఎకరాలు ఆక్రమించారని తనపై అభియోగం మోపారని, ఇంతవరకు ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఆ 123 ఎకరాలు భూమిని ఎందుకు బయటకు తీయలేదని ప్రశ్నించారు. దమ్ము, ధైర్యం ఉంటే నేను కూడా వస్తానని, ఆ 123 ఎకరాలు ప్రభుత్వ స్థలాన్ని బయటకి తీసి చుట్టూ పెన్షన్ వేసే దానికి నేను అండగా ఉంటానని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినప్పటికీ వారు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటారని, ఇక ఆ భూమిపై తన మీద అభియోగం మోపితే

-మిగతా 2లో

# గరుడ వాహనంపై వేణుగోపాలుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట లోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి వారికి మోహినీ అవతారంలో పేట ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామివారు గరుడ వాహనంపై దర్శనమిచ్చారు. దేవస్థాన అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామి వారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అలరించారు. చైర్మన్ చంద్రమౌళి రెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## ఇంటర్ ఫలితాల్లో డా.కిశోర్ రత్నం కళాశాల
# విద్యార్థుల విజయభేరి

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

తాజాగా విడుదలైన ప్రథమ, ద్వితీయ ఇంటర్ ఫలితాల్లో డా.కిషోర్స్ రత్నం జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఘన విజయాన్ని సాధించారు. అత్యుత్తమ అధ్యాపక బృందంతో వివరణాత్మకమైన సమగ్ర బోధన, విశిష్టమైన ప్రణాళిక, చక్కటి విద్యావిధానంతో విద్యార్థులు అత్యున్నమైన ఫలితాలను సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో వన్షిక 466/470 మార్కులతోను, బీవీ తేజేష్ 464/470, సాయి పరిణిక 463/470, రవి కిరణ్ 463/470 మార్కులను, బైపీసీ విభాగంలో కార్తీక మాధురి సింగ్ 434/440 మార్కులతో, లతాశ్రీ 433/440, ధీరజ్ 430/440




రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగం రాష్ట్రస్థాయిలో శుశ్రిత 989/1000, జాహ్నవి 988/1000, ఎంపీసీలో మునిసాయి రేవంత్ 987/1000, సాయి వర్షిల్‌రెడ్డి 985/1000 మార్కులతో

-మిగతా 2లో

# అభద్రతా పరిస్థితుల్లో సోమశిల జలాశయం

**జిల్లా వరప్రసాదని సోమశిల జలాశయం అభద్రత పరిస్థితులతో కొట్టుమిట్టాడుతోంది. దశాబ్దాలుగా కాలం చెల్లిన వ్యవస్థతో కునారిల్లుతోంది. ప్రతిపాదనలు, అత్యవసర పనుల నిర్వహణ ఆవశ్యకత ను అధికారులు పలుమార్లు ప్రభుత్వాలకు నివేదించిన అవి అన్ని బుట్టదాఖలే అన్నట్లు ఉంటున్న వైనం.**




**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విభజన తర్వాత అత్యంత కీలక ప్రాజెక్టుగా జిల్లా రైతాంగ జలనిధిగా విరాజిల్లుతున్న సోమశిల ప్రాజెక్టుకు నేడు నిరాధరణ, నిర్లక్ష్యం అనువణువునా వెంటాడుతోంది. ప్రాజెక్టు నిర్మాణ కాలం నాటి వ్యవస్థ నేటికీ కొనసాగుతూ ఉండటం, అభివృద్ధి అన్నది మాటలు, కాగితాలకే పరిమితం అన్నట్లు ఉంటుంది. 2015లో సోమశిల ప్రాజెక్టును జాతీయ భద్రత జలాశయాల్లో భాగంగా ఏ-1 క్యాటగిరిలో చేర్చారు. అందుకు సంబంధించి ప్రత్యేక భద్రతా వ్యవస్థ, అందులో భాగంగా కేంద్ర బలగాలతో నిఘా ఏర్పాట్లు జరగాల్సి ఉంది. అయితే ఆ దిశగా నీటికి ఇటువంటి చర్యలు జరిగిన దాఖలాలే కనిపించలేదు. అలాగే సోమశిల ప్రాజెక్టు భద్రతలో భాగంగా పిడుగులు పడితే వాటిని నియంత్రించే టెక్నాలజీ వ్యవస్థ నిరుపయోగంగా ఉంది. గత ఏడాది జలాశయానికి కిలోమీటర్ కూడా లేని పోలీస్ స్టేషన్ ఎదురుగా తాడిచెట్టు పై పిడుగు పడి వృక్షం దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. గత రెండు రోజుల క్రితం గ్రామంలోని ఎగువ వీధి గృహాల నడుమ ఉన్న తాడిచెట్టు పిడుగుపాటుకు గురై మంటలు చెలరేగి అక్కడి ప్రాంతవాసులు ఆందోళనకు గురైనారు. జలాశయ కంట్రోల్ గదిపై అత్యంత శక్తివంతమైన పిడుగులను నియంత్రించగలిగే వ్యవస్థ దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉంది. ఆ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడు ప్రాజెక్టు చుట్టుప్రక్కల మూడు కిలోమీటర్ల పరిధికి లోపల ఇటువంటి పిడుగుపాటు జరగకుండా ఉండేలా ఏర్పాటు చేశారు. అయితే ఆ వ్యవస్థ పూర్తిగా పని చేయకపోవడంతో వేల ఓల్టల సామర్థ్యం కలిగిన పిడుగు ప్రాజెక్ట్‌పై పడితే పరిస్థితి ఏంటన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రస్తుతం అకాల వర్షాల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో, అటు అధికారుల్లోనూ, ఇటు గ్రామస్తుల్లోనూ సర్వత్ర గుబులు మొదలైంది. మరో విషయాన్ని గమనిస్తే జలాశయానికి చెందిన గేట్ల వ్యవస్థ కూడా కాలం చెల్లి పతిష్టత పై నీలి నీడలు అలముకునేలా చేస్తున్నాయి. రెండు మాసాల క్రితం జలవనురుల శాఖ సాంకేతిక సలహాదారు ఇంజనీరింగ్ నిపుణుడు కన్నయ్య నాయుడు సోమశిల ప్రాజెక్టు సందర్శించారు. ప్రాజెక్టు గేట్లు, రోప్‌ల వ్యవస్థ పరిస్థితులను నిశితంగా పరిశీలించి దయనీయ స్థితిని ప్రభుత్వానికి విన్నవించారు. ఆయన నివేదికపై గత నెలలో ఓ బృందం జలాశయం ఈ సందర్శించి అత్యవసర వివిధ పనుల ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తోంది. జలాశయాన్ని సందర్శించడానికి వస్తున్న పర్యాటకుల సైతం ప్రాజెక్టు వద్ద ఎటువంటి నియంత్రణ నిఘా వ్యవస్థ లేకపోవడం పట్ల ఆశ్చర్యాన్ని అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద పూరిత ప్రాంతాల్లో పర్యాటకులు సంచరిస్తున్న సిబ్బంది లేమి కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అన్న పరిస్థితి నెలకొని ఉంది. అధికారికంగా 5.7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సోమశిల ప్రాజెక్టు అభివృద్ధి అన్న మాటను ప్రక్కన పెడితే, నిర్వహణ విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది అనడంలో సందేహం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రాజెక్టు ఉన్నత అధికారులు సోమశిల భద్రత, నిర్వహణ విషయంలో మరోమారు ప్రభుత్వాలకు నివేదించాలని రైతులు కోరుతున్నారు.

# వేడుకగా వేణుగోపాలుడి కళ్యాణం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారికి పేట ఉత్సవం నిర్వహించారు. రాత్రి స్వామి వారికి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థాన





అర్చకులచే అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామివారి ఊరేగింపులో మహిళల కోలాట నృత్యాలు చేస్తూ అల రించారు. చైర్మన్ చంద్రమౌళి రెడ్డి, సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో నిమరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీ పంలో ఆదివారం 5:44 సమయంలో కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై ఓ గుర్తు తెలియని వ్యక్తిని ద్విచక్ర వాహనదారుడు ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కుప్పం పీఈఎస్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరణించిన వ్యక్తిని వయసు సుమారు 60-70 ఏళ్లు ఉండవచ్చుని, అతని వివరాలు తెలియని కారణంగా, ఎవరికైనా సమాచారం తెలిస్తే రాళ్ళబూదుగూరు పోలీస్‌స్టేషన్‌కు తెలపాలని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శబరి శ్రీరామ క్షేత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ శబరి శ్రీరామ క్షేత్రంలో ఆదివారం ఉదయం 8 గంటలకు రాముల వారికి హోమము, బలిహరణ 9 గంటలకు ఉత్సవమూర్తులకు అభిషేకం, తిరుమంజనం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం జరిపారు. ఈ వేడుకను తిలకించడానికి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. రాత్రి స్వామి అమ్మవార్లు గజ వాహనంపై పేట ఉత్సవం నిర్వహించారని ఆలయ అర్చకులు తెలిపారు.

## సూపర్ సిక్స్ పథకాలతో

# ప్రజలను మోసం చేసిన టీడీపీ

*(మొదటి పేజీ తరువాయి)*

సహించేదే లేదని తెలిపారు. అలాగే ఉదయగిరి బ్రిడ్జి మరమ్మత్తులను హైవే కాంట్రాక్ట్ వారు చేస్తుంటే.. వీరు ఏదో చేసినట్లు డబ్బా కొట్టుకోవడం ఏమిటో తెలియదని, చేసేది గోరంత చెప్పుకునేది కొండంత అని ఎద్దేవా చేశారు. మంచి పరిపాలన ప్రజలకు అందిస్తే మేము అభినందిస్తామని అరాచకాలు చేస్తే ప్రశ్నిస్తామని ఆయన తెలిపారు. ఈ 10 నెలల ప్రభుత్వ పాలనలో ఏం సాధిస్తే ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టారు. సంక్షేమ పథకాలు గురించి ప్రజలు అడగకూడదని నాయకులకు హెచ్చరికలు జారీ చేయడం ఏమిటి అని ఎద్దేవా చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలని పెట్టి ఆ పథకాలు ఎప్పటి నుంచి అమలు చేస్తామని, చెప్పలేని స్థితిలో ప్రభుత్వం ఉందంటే మరి ఏమనుకోవాలని వారు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 70 మంది ఎమ్మెల్యేల పరిపాలనపై, ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత వెల్లువెత్తుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కనుమల్లపూడి నారాయణ, దాంశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, బోగులు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మాజీ ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజశేఖర్ నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, జివి, పార్థు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో డా.కిషోర్స్ రత్నం

# కళాశాల విద్యార్థుల విజయభేరి

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్రస్థాయిలో ఘనమైన విజయాన్ని సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో 450 మార్కులపైన 22 మంది విద్యార్థులకు, బైపీసీ విభాగంలో 420 మార్కులుకుపై 11 మందికి సీనియర్ ఎంపీసీ విభాగంలో 950కి పైన 26 మందికి బైపీసీ విభాగంలో 950కి పైన 10 మంది విద్యార్థులు అత్యుత్తమమైన మార్కులతో సాటిలేని విజయాన్ని సాధించారు. రత్నం విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణ కిషోర్, వాసంతి కిషోర్, రోషిణి, ఈశ్వర్ అద్భుతమైన విజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ.. డా.కిషోర్స్ రత్నం కాలేజీ విద్యార్థులు అసాధారణమైన విజయాన్ని సాధించడం ఎంతో గర్వకారణమని, ఈ విజయానికి కారణం కేవీ రత్నం ఆశీస్సులు, డాక్టర్ కృష్ణకిషోర్ అద్భుతమైన ప్రణాళిక, కాలేజీ అధ్యాపక సిబ్బంది, విద్యార్థుల సమిష్టి కృషి అని తెలియజేశారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించడమనేది అత్యంత ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, అకడమిక్ అడ్వైజర్ నరసయ్య నాయుడు అధ్యాపక బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయండి

### అగ్నిమాపక శాఖాధికారి విజయ వరకుమార్




**పొదలకూరు మేజర్ న్యూస్ :** ఈనెల 14 నుండి 20వ తేది వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని స్థానిక అగ్నిమాపక శాఖాధికారి విజయ వరకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో అగ్నిమాపక వారోత్సవాలు జరగడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం స్థానిక ఫైర్ ఆఫీస్‌లో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. వేసవి కాలంలో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన, వాటి నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా సంస్థ కరపత్రాలు, పోస్టర్లు పంపిణీ చేస్తామన్నారు. అలాగే అగ్నిప్రమాదాల సమయంలో అత్యవసర నంబర్లను 08621 225202 లేదా సెల్ నంబర్ 9963734828 సంప్రదించాలన్నారు. అలాగే సోమవారం కార్యక్రమ ప్రారంభానికి పట్టణ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో మారుతున్న బలాబలాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిల్‌లో బలాబలాలు మారాయి. గత స్థానిక ఎన్నికల్లో 23వార్డులకు గాను రెండు టిడిపి కైవసం చేసుకోగా ఇద్దరు ఇంటిపెండెంట్లు గెలిచినా వారు వైసిపితోనే కొనసాగుతుండేవారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్, మరో ముగ్గురు కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. మున్సిపాలిటీలో 23 వార్డులుండగా గత ఎన్నికల్లో షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడులు తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీచేసి విజయం సాధించారు. షేక్ దిల్షాద్‌బేగమ్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు వైసిపి రెబల్స్‌గా పోటీచేసి గెలుపొందారు. 19మంది వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో అప్పట్లో ఎస్టీ మహిళకు రిజర్వుకాబడిన చైర్‌పర్సన్ స్థానానికి వైసిపికి చెందిన గోపారం వెంకటరమణమ్మ ఎన్నికయ్యారు. వైస్‌చైర్మెన్లుగా వైసిపికి చెందిన షేక్ సర్దార్, డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. కాగా దిల్లాషద్‌బేగమ్, శివకోటారెడ్డిలు ఇండిపెంట్లుగా గెలుపొందినా వైసిపితోనే కొనసాగుతుండేవారు. కాగా వైసిపిలో కౌన్సిలర్ సూరా భాస్కర రెడ్డి అనతికాలంలోనే ఆపార్టీపై తిరుబాటుబావుటా ఎగురవేసి తరచూ వైసిపి ఎమ్మెల్యేపైనా, మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపైనా, నిధుల దుర్వినియోగంపైనా విమర్శలు చేస్తూ రెబల్‌గా కొనసాగుతుండేవారు. కాగా సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, సీనియర్ నాయకులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరులో గతంలో అభివృద్ధిప్రదాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేశారు. ఆసమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు తెలుగుదేశంలో చేరారు. ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడంతోపాటు రాష్ట్రమంత్రివర్గంలో దేవాదాయశాఖామంత్రి పదవి పొంది కొనసాగుతూ అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రత్యేకశ్రద్ధతో పనిచేస్తున్నారు. దాంతో ఆకర్షితులైన వైసిపి కౌన్సిలర్లు మొలబంటిరాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు తెలుగుదేశంలో చేరారు. కొద్దిరోజుల క్రితం పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషాలు టిడిపిలో చేరారు. మొత్తం కౌన్సిల్ సభ్యుల సంఖ్య 23కాగా 12వవార్డు వైసిపి కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి మృతిచెందగా అక్కడ ఇంకా ఎన్నిక జరగలేదు. దాంతో కౌన్సిల్ సంఖ్య 22కాగా ఇప్పటికే తెలుగుదేశంలో సంఖ్య 9కి చేరింది. వైసిపి సభ్యుల సంఖ్య 12కు తగ్గింది. ఇరువురిమధ్య వ్యత్యాసం కేవలం 2కాగా నలుగురు వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశంలో



చేరేందుకు సన్నాహాల్లో ఉన్నారని, ఈమేరకు టిడిపి నేతలతో చర్చలు కూడా జరిగాయని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదం కోసం వేచి ఉన్నారని తెలుస్తోంది. అదే జరిగితే కౌన్సిల్‌లో తెలుగుదేశం మెజారిటీగా పూర్తిగా ఉండే పరిస్థితి కన్పిస్తోంది. మున్సిపల్ కౌన్సిల్‌లో పూర్తిమెజారిటీ వైసిపిదికాగా ఏదేని తీర్మానాలు చేయాలంటూ తెలుగుదేశంకు ఇబ్బందిగా ఉండగలదని పలువురు భావిస్తుండేవారు. కానీ పరిణామాలు చూస్తుంటే ఇప్పటికే తెలుగుదేశం బలం 9కి చేరడం, మరో నలుగురు కూడా టిడిపి వైపు చూస్తున్నారన్న ప్రచారంతో రానున్న రోజుల్లో కౌన్సిల్‌లో బలాబలాలు తారుమారుకానున్నాయని, టిడిపి మెజారిటీగా ఉంటుందని, అదీగాక ప్రధానమైన చైర్‌పర్సనే తెలుగుదేశంలో చేరడంతో కౌన్సిల్‌లో అధికార తెలుగుదేశం బలం పుంజుకోనుందని, బలాబలాలు తారుమారుకానున్నాయని, భవిష్యత్తులో కౌన్సిల్‌లో తీర్మానాలకు ఇబ్బంది ఉండబోదని ప్రచారం జోరుగా సాగుతోంది, ప్రస్థుతం 22 మందిలో 9మంది తెలుగుదేశంపక్షాన, 13మంది వైసిపి పక్షాన ఉన్నారు. ఇక కోఆప్షన్ సభ్యులు ముగ్గురుకాగా ఒకరు రాజీనామా చేయగా ఒకరు తెలుగుదేశంలో చేరారు. ఒక్కరు మాత్రమే వైసిపి పక్షాన ఉన్నారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన శ్రీ శ్రీనివాస జూనియర్ కాలేజీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్లో అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థులు ఆదివారం కావలి ఎమ్మెల్యేను కలిశారు. ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 991/1000 మార్కులతో ద్వితీయ స్థానంలో, కావలి పట్టణంలో మొదటి స్థానంలో నిలిచిన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థిని యస్ కె.సోనియా సుల్తానాను, ఫస్ట్ ఇయర్ విద్యార్థులు బి.చైతన్య 464/470, ఐ.రీతుప్రియలను, 464/470, కళాశాల యాజమాన్యాన్ని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందించారు.

## ప్రతిభ చాటిన బిట్రగుంట ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల మార్చ్ 2025 ఇంటర్ ఫలితాలలో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 76శాతం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 78శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సర విద్యార్థులలో ఎంపీసీ గ్రూపుకు చెందిన బీటీంకి 419/470 మార్కులతో జనరల్‌లో టాపర్‌గా నిలవగా, ఒకేషనల్ (ఈటి)లో షేక్ నాయబ్ రసూల్ 466/500 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులలో బి.హర్షిని (ఎంపీసీ) 887/1000 మార్కులతో జనరల్‌లో టాపర్ కాగా, ఒకేషనల్‌లో కోర్స్‌లో కె.కమల్ చంద్ర టాపర్‌గా నిలిచాడు. తెలుగు, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, సివిక్స్, ఎకనామిక్స్, హిస్టరీ సబ్జెక్టులలో వంద శాతం ఫలితాలు సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రణాళిక బద్ధమైన స్టడీ అవర్స్ నిర్వహణ అధ్యాపకుల సహకారంతో మంచి ఫలితాలు సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్రిడ్జి కోర్స్ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. కళాశాల నందు ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి, ఒకేషనల్ (ఈటీ) గ్రూపులు ఉన్నట్లు తెలిపారు. కాంబినేషన్‌లో ఈ విద్యా సంవత్సరం నుండి ఎం బైపీసీ, ఎంఈసీ గ్రూపులు కూడా విద్యార్థులు చదువుకునే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే నెల 12వ తేదీ నుండి జరగనున్నట్లు ఆయన తెలిపారు.

# ఆత్మకూరుకు తాకని నామినేటెడ్ పదవులు

- ఊరిస్తున్న ప్రకటనలు
- తెలుగుతమ్ముళ్ళలో అంతర్మదనం
- ఏఎంసీ బీజేపీకా, టీడీపీకా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో టిడిపి, బిజెపి, జనసేన నాయులకు నామినేటెడ్ పదవుల యోగం ఎన్నిటికో అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికి 3విడతలుగా ప్రభుత్వం నామినేటెడ్ పదవులు ప్రకటించినా ఆత్మకూరు నియోజకవర్గంలో ఒక్కరికి కూడా లభించలేదు. జిల్లాస్థాయిలో ఉన్న జిల్లా కేంద్రసహాకార బ్యాంకు, జిల్లా సహకారమార్కెటింగ్ సొసైటి, జిల్లా గ్రంధాయల సంస్థలను ఇతర నియోజకవర్గాలకు కేటాయిస్తూ ఇటీవల పార్టీ నాయకులు నిర్ణయించారని తెలుస్తోంది. ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ గతంలో చైర్మెన్‌పదవి ముస్లిం మైనారిటీలకు రిజర్వు కాగా ఇటీవల జనరల్‌గా మార్చారని చెబుతున్నారు. అయితే పొత్తులో భాగంగా ఈ పదవిని బిజెపి నేతలు పట్టుబట్టి ఉన్నారని, గతంలో కూడా బిజెపి నేత మార్కెట్‌కమిటీ చైర్మెన్ పొందినందున ఈదపా కూడా వారికే కేటాయిస్తారా లేక టీడీపీ నాయకులను నియమిస్తారా అన్న చర్చ ఆసక్తికరంగా సాగుతోంది. ఇక రాష్ట్ర స్థాయి చైర్మెన్లు, డైరెక్టర్ పోస్టులు, నియోజకవర్గ స్థాయిలో మార్కెట్‌కమిటీ, సొసైటీలు, దేవాలయాలు తదితర కమిటీలుండగా ఆ పదవులకు కూడా ఇంకా ఎవరినీ నియమించే యోచన కానరావడంలేదని పదవులు ఆశిస్తున్న తెలుగు తమ్ముళ్ళు అంతర్మధనంతో కన్పిస్తున్నారు. ప్రభుత్వం ఈనెలాఖరులోగా నామినేటెడ్ పోస్టులకు ఆపార్టీకోసం శ్రమించిన వారిని నియమిస్తారని చెబుతుండడంతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆశావహులు అధికంగానే కన్పిస్తున్నారు. గతంలో నామినేటెడ్ పోస్టులు భర్తీఅవుతాయని అందరూ భావిస్తుండేవారు. విజయవాడలో వరదలు రావడంతో వాయిదాపడ్డాయని అప్పట్లో చెబుతుండేవారు. ఎప్పుడెప్పుడు విజయవాడలో సాధారణపరిస్థితి ఏర్పడుతుందా, నామినేటెడ్ పోస్టులు దక్కుతాయా అని నాయకులు ఆతృతగా ఎదురుచూస్తుండేవారు. ఇటీవల కొన్ని నామినేటెడ్ పదవులు భర్తీకాగా ఆత్మకూరు ప్రాంతానికి ఏమీ రాలేదు. కాగా ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం సభ్యత్వకార్యక్రమ సమీక్ష సందర్భంగా త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీకానున్నాయని పేర్కొన్నారు. దాంతో ఆశావహుల్తో మరింతగా ఆతృత మొదలైంది.రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వివిద నామినేటెడ్ పోస్టులను కూటమిలోని తెలుగుదేశంకు 60శాతం, జనసేనకు 30శాతం, బిజెపికి10శాతం ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయించిన విషయం తెల్సిందే. ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఇటీవల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కృషిచేశారు. ఆయన ఎమ్మెల్సీ పదవిపై ఆశలుపెట్టుకున్నారని తెలుస్తోంది. మరో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు మేనల్లుడు, నెల్లూరు కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు అన్నివిదాల ఆనం విజయం కోసం అహర్నిశలు తీవ్రంగా శ్రమించారు. ఆయనకు రాష్ట్రస్థాయి చైర్మెన్ పదవి లభించగలదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక జిల్లాకేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేయాలని భావించి వీలుకానందున విరమించుకొని ఆయనకు అభిమాననేత ఆనం విజయం కోసం తీవ్రంగా కృషిచేశారు. ఆయనకు కూడా రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మెన్ పదవి దక్కగలదని భావిస్తున్నారు. నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశంనేతగా ఉన్న మాజీ మండలాధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి కూడా నామినేటెడ్ పదవి ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. అనాదిగా పార్టీలో ఉంటూ వివిద నియోజకవర్గాలకు పరిశీలకులుగా వ్యవహరించిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, అనాదిగా పార్టీకోసం తీవ్రంగా శ్రమిస్తున్న రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇక మండలాల స్థాయిలో పార్టీలో వివిద స్థాయిల్లో ఉన్న నేతలు కూడా అత్యధికంగానే నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారని తెలుస్తోంది. దీర్ఘకాలిక ప్రధాన ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన నలిశెట్టి శ్రీధర్ కూడా ఓమోస్తర్ నామినేటెడ్ పోస్టు పొందగలరని భావిస్తున్నారు. బిజెపిలో సీనియర్లు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్‌లు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అధిష్టానం పార్టీకోసం కృషిచేసిన సీనియరన్ల జాబితాలు సేకరించిందని, పోస్టులకు ఎంపికలో ప్రాధాన్యతాక్రమం ఉంటుందని భావిస్తున్నారు. కొందరు నేతలు తమ బయోడేటాలను అధిష్టానానికి అందించారని కూడా తెలుస్తోంది. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో దాదాపు 100మంది నామినేటెడ్ చిన్నా,పెద్దా పదవులకోసం ఆశపడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణ, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది.

# ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు.. : నిత్యాన్నదాత కంచి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నైపుణ్యతతో కూడిన ఉన్నత అభ్యసిస్తే ఉజ్వల భవిష్యత్తు ఖాయమని నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని మేధా ఆంగ్ల మాధ్యమ పాఠశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మేధా కరస్పాండెంట్ టీసీవీ సుబ్బయ్య అధ్యక్షతన శనివారం రాత్రి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించగా విశిష్ట అతిథిగా విచ్చేసిన పరమేశ్వరరెడ్డి పూర్వ విద్యార్థులకు సమాజం పట్ల ఉండవలసిన సేవా దృక్పథం సమాజ శ్రేయస్సు గురించి సూక్ష్మంగా వివరించారు. ఈ సందర్భంగా సమాజం కోసం వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరు వివరిస్తూ పుష్పగుచ్ఛం, మెమొంటో అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా వేదికపై ఉన్న అపస్మా ప్రైవేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్స్‌కు, అలాగే 25 సంవత్సరాల నుంచి మేధా పాఠశాలను దిగ్విజయంగా నడుపుతున్నటువంటి సుబ్బయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. ముఖ్యంగా మేధా ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ సుబ్బయ్యకు ప్రత్యేక అభినందనలు 25 సంవత్సరాల పాటు ఈ పాఠశాలను దిగ్విజయంగా నడుపుతూ ఎందరో విద్యార్థులకు క్రమశిక్షణతో ఉన్నతమైన విద్యను ప్రసాదించడం ద్వారా వారు ఈనాడు వారి లక్ష్యాలను సాధించి ఈరోజు వివిధ రంగాలలో ఉన్నతమైన పదవులలో ఉన్నారంటే మీపాత్ర ఎంత ఉందో అర్థమవుతుందని. అలాగే మీ దగ్గర ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన టీచర్స్ కూడా ఈనాడు ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారు అంటే మీరు వారికి ఇచ్చిన స్ఫూర్తి ఎలాంటిదో మరొకసారి అర్థమవుతుందని, వారి తరఫున మా తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే అపస్మా ప్రైవేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్స్ ప్రతి కార్యక్రమానికి తనను ఆహ్వానించి ఆదర్శవంతమైన వ్యక్తిగా విద్యార్థులకు పరిచయం చేసి నా చేత వారికి కొంత సమాజానికి ఉపయోగపడే మాటలు చెప్పించడం చాలా సంతోషంగా భావిస్తున్నానని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 7 నెలల నుంచి నాకు ఒక ఆలోచన ఉన్నదని, మన ప్రాంతంలో చదువుకొని సుదూర ప్రాంతాలలో ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడిన వ్యక్తులను ఒక వేదికపై తీసుకువచ్చి ఆత్మకూరు ప్రాంతంలో తమ ట్రస్ట్ ద్వారా జరిగే సేవా కార్యక్రమాలు తెలియపరచి సమాజాన్ని ఎలా గాడిలో పెట్టాలనే విషయాల గురించి ఒక వేదికను పంచుకోవాలని ఏడు నెలలుగా ఆలోచిస్తున్నానని, నేడు సుబ్బయ్య వల్ల తన కోరిక నెరవేరినధన్నారు. ముఖ్యంగా ఈ పాఠశాల నుంచి వెళ్లి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడిన మీకు ఒక రెండు విషయాలు చెప్పాలని, ముఖ్యంగా తన జీవితంలో అనుభవించినది అనుభవిస్తున్నది చెప్పాల్సి ఉందన్నారు. తన చిన్న వయసు నుంచి 60 సంవత్సరాలు వచ్చేంతవరకు ఎన్నో ఆటుపోట్లకు గురై వ్యాపారాలలో ఎన్నో నష్టాలను లాభాలను అనుభవించానని. 60 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత నాకు జన్మనిచ్చిన భూమి రుణం తీర్చుకోవాలనే ఆలోచనతో 15 సంవత్సరాలు ముందుగానే ప్రణాళికలు వేసుకుని వాటి మీద పనిచేసి నేడు 60



సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఏవైతే ప్రణాళికలు వేసుకొని నాకు జన్మనిచ్చిన ప్రాంతానికి సేవ చేయాలి అనే ఉద్దేశంతో 2023 నా కలలను నిజం చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను శ్రీ సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్విరామంగా నిర్వహిస్తూ ఎంతో సంతోషాన్ని అనుభవిస్తున్నానన్నారు. అంటే ఎక్కడికి పోయినా సంపాదించడం వేరు కానీ సమాజానికి పనిచేయడం వేరు కలిసిమెలిసి ఉండడం ఎంత సంతోషాన్ని ఇస్తుందో ఈ కార్యక్రమం ద్వారా మీరే చూస్తున్నారని, మీరు కూడా 60 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ఆ గిఫ్ట్ లైఫ్ మనకు జన్మనిచ్చిన ఊరికి మన ప్రాంతానికి ఏదో ఒక విధంగా మీరు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ రెండు సంవత్సరాల నుంచి నేను చేసే సేవా కార్యక్రమాలు మంచి పనుల వలన ఇంతమంది ఆదరభిమానాలు ఎంతోమంది ప్రజల మన్ననలు పొందుతున్నాను అంటే నేను సమాజానికి ఎంతో కొంత సహాయం చేయడం ద్వారా అని నేను సగర్వంగా చెప్పగలనన్నారు. తాను వ్యాపారంలో ఎన్నో విజయాలు ఎంతో సంపదను సంపాదించినప్పుడు కూడా నాకు ఇలాంటి అభినందనలు ఆదరాభిమానాలు దక్కలేదని, కేవలం తాను చేసే ఈ మంచి పనుల వల్ల సమాజంలో ఇంత గౌరవం ప్రేమ అభిమానాలకు దక్కాయన్నారు. అలాగే ఇలాంటి ఒక పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని ఒక వేదికపై తీసుకువచ్చిన సుబ్బయ్యకు, పూర్వ విద్యార్థులకు నా ధన్యవాదములు ఇంతమంది మేధావులతో కూడిన సభకు నన్ను పరిచయం చేయడం వారిని నాకు పరిచయం చేయడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలోఉన్నపినాకి సత్యాగ్రహ గాంధీ ఆశ్రమలో ఆదివారం సర్వమత ప్రార్థనలుజరిగాయి. తొలుత కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అదేవిధంగాఆశ్రమ స్థల దాత పోనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరించడం. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం 23వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వనేర్ధిని వెంకటేశ్వర్లు నాయుడు- మంజుల దంపతుల కుమారుడు వంశీ చౌదరి వివాహం జమ్మలపాలెం ఎస్వీఆర్ గార్డెన్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కావలి పట్టణానికి చెందిన ప్రత్తి కొండలరావు - పద్మ దంపతుల కుమారుడు మధు కిరణ్ వివాహం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వాసిలిలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వాసిలిలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించగా నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి అన్నప్రసాద వితరణ గావించారు. వాసిలి గ్రామంలోని తూర్పు ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మింపబడిన శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నిత్యాన్నదాత, కంచి పరమేశ్వర రెడ్డి అన్నప్రసాద వితరణ గావించడంతోపాటు ఆయన స్వయంగా పాల్గొని అందరికీ వడ్డించారు. కొన్ని రోజులు ముందు వాసిలి తూర్పు ఎస్సీ కాలనీ వాసులు నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డిని కలిసి శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించడం జరిగింది. అలాగే విగ్రహ ప్రతిష్ట నాడు వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా తప్పక చేస్తానని చెప్పి స్వామివారి ప్రతిష్ట కార్యక్రమానికి స్వయంగా విచ్చశారు. ఆయన వచ్చిన శుభ సందర్భంగా ఆ కాలనీవాసులు పూల వర్షం వారిపై కురిపించి స్వాగతం పలికి శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు కంచి పరమేశ్వర రెడ్డిని పూలమాల శాలువాతో సత్కరించడం జరిగింది. స్వామివారి దర్శనం పూర్తి అయిన తరువాత శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు వారి యొక్క హస్తాలతో అన్న ప్రసాదాన్ని వడ్డించి భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. ముందుగా వాసిలి గ్రామంలో తూర్పు ఎస్సీ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన భక్తులకు నా హృదయపూర్వక నమస్కారాలని, ఈరోజు చాలా సంతోషంగా ఉందని, మీరు తనపట్ల చూపించిన అభిమానం ప్రేమ తానెప్పటికీ మర్చిపోనని, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయమని తనను కోరకపోతే ఈరోజు ఇంత అదృష్టాన్ని నేను పొందే వాడిని కాదేమోనన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మీ అందరిని నేను కలవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఆ అభయాంజనేయ స్వామి దయ శక్తి మీ గ్రామం మీద మీ తూర్పు హరిజనవాడ మీద చూపించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ భవిష్యత్తులో ఈ గుడికి సంబంధించి ఏదైనా తన సహాయం కావాలంటే తప్పక చేస్తానని వారికి భరోసా కల్పించారు. దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన నిత్యాన్నదాత, కంచి పరమేశ్వర రెడ్డికి హృదయపూర్వక నమస్కారాలని, తమ కమిటీ సభ్యులు వారిని వెళ్లి కలవగా ఆప్యాయంగా పలకరించి వారి ఆతిథ్యాన్ని అందించి ఈనాడు విగ్రహ ప్రతిష్టకు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి స్వయంగా వారే విచ్చేసి వడ్డించడం మాకు, మా గ్రామ వాసులకు ఎంతో సంతోషాన్ని ఇస్తుంది అలాగే ఆయన చేసే సేవా కార్యక్రమాలు వర్ణనాతీతం ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు వెళ్తే మొదట దర్శనం ఇచ్చేది ఆయన ఫోటోనే ఎంతోమంది మాలాంటి పేదలకు వారు ఏర్పాటు చేసిన రుచికరమైన వంటకాలను తిని ఆనందంగా ఇళ్లకు వస్తున్నాం అలాగే గత రెండు సంవత్సరాల నుంచి 4 నుంచి 5లక్షల వరకు భోజనాలు ఏర్పాటు చేయడం చిన్న విషయం కాదని, ఎక్కడ రాజీ పడకుండా వారు పేదలకు నిరాశ్రయులకు అండగా నిలుస్తూ అలాగే ఈరోజు తమ గ్రామానికి అండగా నిలిచినందుకు వారికి రుణపడి ఉంటాము అని వారి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇలాంటి దైవ కార్యక్రమాలే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడుతున్న కంచి పరమేశ్వర రెడ్డికి ఆ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆ దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# చిట్టేటిమిట్టలో టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ చిట్టేటి మిట్ట గ్రామంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు మంచాల శ్రీనివాస నాయుడు తెలుగు దేశం సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఈ కార్డులకు ట్యాగులు కూడా కలిపి రావడంతో వాటిని కార్యకర్తలచే ధరింప చేశారు. అనంతరం గూడ నర్సారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా 92వేల తెలుగుదేశం సభ్యత్వాలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నమోదు చేయడమైందని ఆయన అన్నారు. గతంలో కంటే ప్రస్తుతం రెట్టింపు స్థాయిలో సభ్యత్వ నమోదు జరిగిందన్నారు. వింజమూరు మండలంలో 9400 సభ్యత్వాలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సభ్య త్వాలు నమోదు జరిగాయన్నారు. ఈ సభ్యత్వాలు వలన ప్రమాదంలో మరణించిన వారికి రూ.5లక్షలు, సహజ మరణానికి రెండు లక్షలు అందజేస్తారన్నారు. కనుక ఈ కార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు రాష్ట్రం లోని టిడిపి ప్రభుత్వంలో సూపర్‌సిక్స్ పథకాలతో సుపరిపాలన జరుగుతుందన్నారు. పరిశ్రమల హక్కుగా రాష్ట్రం తయారవుతుందన్నారు. భవిష్యత్తులో ఉదయగిరికి అనేక పరిశ్రమలు రానున్నాయని.. అందుకు కాకర్ల కృషి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు ఉన్నారు.

# విప్లవ పోరాట యోధుడు పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని అఖిలభారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో సైదాపురంలోని సీపీఐ (ఎం,ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ప్రజా సాంస్కృతిక కేతనం, అరుణోదయ వ్యవస్థాపకుడు, శ్రీకాకుళ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావుల 15వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల దండ ఘన నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ (ఎం,ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి డేపో పోలయ్య మాట్లాడుతూ.. కళ కల కోసం కాదు అని ప్రజల కోసం అని భావించి జీవితాంతం పీడిత ప్రజల కోసం తన కళాన్ని, గళాన్ని వినిపించిన మహనీయుడు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వర్లు అని అన్నారు. జానపద, ఒగ్గు కథ, బుర్ర కథల ద్వారా ప్రజ సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేశాడని గుర్తు చేశారు. శ్రామిక సంస్కృతిని గుర్తించి వారి మాటలనే పాటలుగా మలిచి దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు జెండాను ఎగరేసిన ప్రజా కవి కానూరి అని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడి నుండి విముక్తి కోసం సాగిన శ్రీకాకుళ సాయుధ పోరాటం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ దగినదని అన్నారు. ఆపోరాట నాయకుల్లో ముఖ్యుడు కామ్రేడ్ పైలా వాసుదేవరావు అని అన్నారు కామ్రేడ్ పైలా భారతదేశంలో భూస్వామ్య, బూర్జువా, దళారీ వ్యవస్థను కూల్చాడం ద్వారానే దేశంలో విప్లవం విజయవంతం అవుతుందని భావించి శ్రీకాకుళం సాయుధ పోరాటం ప్రారంభించారని తెలియచేశారు. సాయుధ పోరాటం మూలంగానే నాటి పాలకవర్గాలు భూసంస్కరణ చట్టాలు, వెట్టిచాకిరీ నిర్మూలన చట్టాలు తీసుకువచ్చాయని తెలియజేశారు. అమరవీరులు ఏ ఆశాయం కోసం పోరాడి తమ విలువైన ప్రాణాలను అర్పించారో వారి బాటలో పయనించి వారు కలలుగన్న ఆశయాలను లక్ష్యాన్ని సాధించేందుకు పోరాటాల్లో పాల్గొనాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు ఎ.నాగమణి, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఎ.హరిబాబు, పి.పెంచలయ్య, పి.కోటయ్య, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాటంలో ఏప్రిల్ 13 చీకటి రోజు

- దేశభక్తులు 1500 మంది కాల్చి చంపబడిన రోజు
- అమరుల ఆశయాల కొరకు పని చేస్తాం.. మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారత స్వాతంత్ర పోరాటంలో ఏప్రిల్ 13న 1500 మంది భారతీయులు మారణ హెూమానికి గురైన చీకటి రోజు. వారి ప్రాణత్యాగాలే భారత స్వాతంత్రానికి పోరాటానికి ఊపిరి అయిందని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు. బ్రిటిష్ వలస వాదులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాల్గొనేందుకు స్వాతంత్రపోరాట యోధులు జలియన్వాలాబాగ్‌లో సమావేశం జరిగినరోజు. భారత సాధారణ ప్రజలపై పట్టు బిగించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం నిరవధిక నిర్బంధం. విచారణ లేకుండా జైలు శిక్ష అమలు. చేసే రౌలత్ చట్టాన్ని అమలు చేసి ఉన్నారు. ఆ చట్టాన్ని వ్యతిరేకించాలని అమృత సార్‌లోని జలియన్వాలాబాగ్ మైదానంలో శాంతియుతంగా ర్యాలీ కొరకు వేచి ఉన్న దేశభక్తులపై కాల్పులు జరిపి 1500 భరతమాత బిడ్డలను బలిగొన్న రోజు. ఏప్రిల్ 13న దేశభక్తుల మరణాలే దేశవ్యాప్త స్వాతంత్ర సంగ్రామానికి ఊపిరి పోసాయని రమేష్ తెలిపారు. జాతీయ వాదులందరూ జలియన్ వాలాబాద్ అమరుల ఆశయాలను గుర్తు తెచ్చుకోవాలని ఉన్న స్వాతంత్రాన్ని అంతర్గత బహిర్గత శక్తుల నుండి కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ పరీక్షా ఫలితాలలో శ్రీ వివేకానంద విజయభేరి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు లోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల సీనియర్ ఇంటర్ విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో విజయభేరీ మోగించారు కళాశాల చెందిన ఎస్.వెంకట నందకిషోర్ 1000 మార్కులకు గాను 985 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. ఎస్.ప్రవంతి 881, ఎన్.లక్ష్మి 981, వై.విష్ణు 977, వి.ధనుష్ 977, నుసం తాజునిషా 916 మార్కులతో తమ ప్రతిభను చాటారు. అలాగే జూనియర్ ఇంటర్మీడియట్లో బి వైష్ణవి 470 మార్కులకు గాను 466 పి.మన్విత 466 మార్కులు ఎం.వైష్ణవి 465 మార్కులు పి నవ్య 464 మార్కులు సాధించి తమ సత్తా చాటారు అదేవిధంగా బైపిసి గ్రూపు నందు ఎస్ కే సమ్రీన్ 440 మార్కులకు 426 మార్కులు సాధించి తమ సత్తాను చాటిందిఈ విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఎం.గోపాల్ రెడ్డి ఆర్వి కృష్ణారెడ్డి ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆరో వార్డు వెంగాయ్ గారిపాలెం పాలనకు చెందిన వైఎస్ఆర్పిపి నాయకులు తాత ప్రసాద్ కుమారుని వివాహంకు ఆహ్వానించారు. ఆహ్వానాన్ని అందుకొని, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి వివాహానికి హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు. వీటితోపాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు 458మంది హాజరు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ నందు విద్యార్థినిలు ప్రవేశం పొందే విధంగా ఆదివారం గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రంగా ప్రవేశ పరీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా ఐదో తరగతి ప్రవేశానికి 297 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రవేశపరీక్షకు 235 మంది హాజరయ్యారు. జూనియర్ ఇంటర్మీడియట్ కొరకు 332 మంది దరఖాస్తులు చేసుకొని ప్రవేశ పరీక్షకు 223 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ సుజాత తెలియజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రిన్సిపల్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్
## నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఎన్నిక



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఇసనాకుల మల్లికార్జున్‌ను రాష్ట్ర అధ్యక్షుడు ఓబులం ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. త్వరలోనే రాష్ట్రస్థాయిలో నెల్లూరు జిల్లా జర్నలిస్టుల కోసం క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల్లో ఉన్న క్రీడ నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్రస్థాయిలో గాని జిల్లా స్థాయిలో గాని పోటీలు నిర్వహించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నెల్లూరు జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ కమిటీని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పోర్ట్స్ పై ఆసక్తి కలిగిన విలేకరులు ముందుకు రావాలని కోరారు. స్పోర్ట్స్‌పై ఆసక్తిగల జర్నలిస్టులకు జిల్లా కమిటీలో స్థానం కల్పిస్తామని చెప్పారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో 35 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి ఆదివారం భూమిపూజచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనరల్ ఫండ్ నిధుల్తో సంజీవరెడ్డి నగర్లో రూ.10లక్షలు, బాలాయపల్లిలో రూ.10లక్షలు, బెడుసుపల్లిలో రూ.5లక్షలు, నాగరాజుపల్లిలో రూ.5లక్షలు, మారంరెడ్డిపల్లిలో రూ.5లక్షలతో సీసీ రోడ్లు, అరుగులు, తాగునీటి పథకాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, వైఎస్ఆర్పీపీ నాయకులు పాలకొలను వెంకటరెడ్డి, బాలినేని మాబయ్య, లకిడి బ్రహ్మయ్య, పొట్టి రామచంద్రయ్య, రేనాటి రమణయ్య, కలివెల సతీష్ కుమార్, దాసరి శ్రీనివాసులు, రేనాటి లక్ష్మయ్య, రాకేష్, తమ్మిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ది కిరాణా మర్చంట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులైన బలస్తా ప్రసాద్ వివాహ మహోత్సవానికి కావలి ఆర్యవైశ్య ప్రముఖులు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారస్తులకు, ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ వారి ప్రతి సమస్యల్లో నేనున్నానని భరోసా కల్పిస్తూ ముందుకు సాగిపోతున్న యువకుడు ఉత్సాహవంతుడైన బలస్తా ప్రసాద్ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కావలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తటవర్తి రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు పలువురు శుభాభివందనలు తెలిపారు.

# ఆత్మకూరు విద్యుత్‌శాఖలో నాలుగవవంతు సిబ్బంది కొరత

- ప్రభుత్వ బకాయిలు 50కోట్లు
- ప్రవేటు బకాయిలు 9.3కోట్లు
- పట్టించుకోని ప్రభుత్వాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్‌లో నాలుగవవంతు సిబ్బంది లేకుండా ఏళ్ళతరబడి కాలం గడిచిపోతుండగా ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకొనకుండా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ డివిజన్‌లో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలున్నాయి. ఈఈ, డీఈలు ఉండగా మిగతా క్యాడర్లలో మొత్తం 321మందికిగాను 237మంది పనిచేస్తుండగా 8 ఖాళీలున్నాయి. ఈఖాళీలు ఈనాటివి కావు, దాదాపు దశాబ్దకాలంగా ఉన్నట్లుగా పరిశాలనలో వెల్లవుతుంది. ఈరెండు నియోజకవర్గాల్లో విద్యుత్‌శాఖాపరంగా 9 సెక్షన్లున్నాయి. మొత్తం 11మంది ఏయిలకుగాను కేవలం ముగ్గురే పనిచేస్తుండగా 8ఖాళీలున్నాయి. ఐదుమంది జేఏవో పోస్టులకుగాను ఒక్కరు పని చేస్తుండగా నాలుగు ఖాళీలున్నాయి. ఒక సీనియర్ అసిస్టెంట్, 7 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏఎల్‌ఎంపోస్టులు 38కుగాను 17మంది పనిచేస్తుండగా 21ఖాళీలున్నాయి. జెఎల్‌ఎం పోస్టులు 61కుగాను 23మంది పనిచేస్తుండగా 38ఖాళీలున్నాయి. గ్రేడ్2 జెఎల్‌ఎం పోస్టులు 84కాగా 79మంది పనిచేస్తుండగా ఐదు ఖాళీలున్నాయి. ప్రజలకు అత్యంత నిత్యావసరమైన విద్యుత్‌శాఖలో ఇంతమంది ఉద్యోగాల ఖాళీలుండగా అందరికి సక్రమంగా సేవలందించడం సాధ్యమా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది, అధికారులు సరే ఉన్నవారితోనే ఏదో కాలం గడిపేస్తున్నారు. కానీ సమృద్ధిగా దామాషాప్రకారం ఉద్యోగులు లేకుండా ఏళ్ళతరబడి ఖాళీలు పెట్టుకొని ఇంతటి ప్రాధాన్యతాశాఖలో ఒక్క ఆత్మకూరు డివిజన్‌లోనే ఇన్ని ఖాళీలున్నా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదో అని పలువురు చర్చించుకుంటున్నారు. మరి ఏమైనా స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

## బకాయిలు 50.33కోట్లు

ఆత్మకూరు విద్యుత్‌శాఖ డివిజన్‌పరిధిలో విద్యుత్ బకాయిలు 50.33కోట్ల రూపాయలు పేరుకుపోయి ఉన్నాయి. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించకుంటే అభివృద్ధి పనులు కుంటుపడతాయన్నది అందరికీ తెల్సిందే. మొత్తం 50.33కోట్ల రూపాయలు బకాయిలు కాగా ప్రభుత్వపరంగానే 40.9కోట్ల రూపాయలు బకాయిలున్నాయని అధికారులు చెబుతున్నారు. అధికంగా పంచాయతీల, మున్సిపాలిటీల త్రాగునీటి పథకాలు, వీధిదీపాలతో అధికమొత్తంలో బకాయిలు పేరుకుపోయాయయని, 49.9కోట్లరూపాయల బకాయిలుండగా ఇటీవల 9కోట్లు వసూలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఇక ఇంతపెద్దమొత్తం ఎప్పటికి వసూలు అవుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితి. ప్రభుత్వమే పంచాయతీల త్రాగునీటిపథకాలు, వీధిదీపాలకు విద్యుత్ బిల్లులు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. అధికంగా గ్రామీణప్రాంత చిన్న పంచాయతీలకు సాధారణ నిధులు తక్కువగా ఉంటాయని, ప్రభుత్వం ఈవిషయం ఆలోచించాలని, కూడా కోరుతున్నారు. ప్రవేటు వినియోగదారులకైతే నిర్ణీతగడువులోగా విద్యుత్‌బిల్లులు చెల్లించకుంటే విద్యుత్‌సరఫరా నిలిపివేస్తుంటారు. మరి అలాంటపుడు ఇంకా 9.3కోట్ల రూపాయల బకాయిలు ఆశ్చర్యకరంగా కన్పిస్తోంది, ఏదేమైనా ప్రభుత్వం పంచాయతీల విద్యుత్ బకాయిలు చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలనేది పలువురి అభిప్రాయంగా ఉంది.

# నేడు అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేద్దాం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో సోమవారం 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా సైదాపురం మండల అంబేద్కర్ కమిటీ, సభ్యులు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ కమిటీ సభ్యులు సమావేశమై, అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి, ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని అందరూ ఆ కార్యక్రమంలో పాల్గొని ఆ మహనీయుడు చేసిన త్యాగాల ఫలితమే మనం ఈ రోజున ఇలా ఉన్నామని గుర్తు చేసుకుంటూ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని దళిత అభివృద్ధి సేవా సంఘం –అనేది సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. తరతరాలుగా అంటరాని వారుగా అణచబడుతున్న దళిత బహుజనుల్లో సామాజిక చైతన్యం కల్పిస్తూ, వారి హక్కుల సాధనకు కోసం అసంఘటితంగా ఉన్న జాతిని సమైక్యం చేస్తూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గారి బావ జాలంతో అభ్యుదయం, అభివృద్ధి వైపు నడుస్తూ వ్యక్తిగత అభివృద్ధితోపాటు, జాతి అభివృద్ధికి, సమాజాభివృద్ధికి పాటుపడటమే దళిత అభివృద్ధి సేవాసంఘం ముఖ్యఉద్దేశ్యం. మన జాతి మార్పు కోసం ప్రతి ఒక్కరు ప్రతిన బూనుదాం. జై భీమ్ అంబేద్కర్ మండల కమిటీ అధ్యక్షులు, మల్లారపు పెంచలయ్య(రెడ్డి), ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, నరసింహులు బిఎంఈఎఫ్ మండల అధ్యక్షులు మంగళ పూరి చిరంజీవి, తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ దళిత కమిటీ మండల ఉపాధ్యక్షులు కట్ట రమణయ్య, గౌరవ అధ్యక్షులు, కె.మస్తానయ్య, ఎంఈఎఫ్ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ డాక్టర్ ఆదిశేషు, ఎంఈఎఫ్ వెంకటగిరి ఇంచార్జ్ భాస్కర్, ఎంఈఎఫ్ జిల్లా నాయకుడు, నల్లిపాక



వీరఘయ్య, నక్కిన బోయిన గంగాధర్, మల్లారపు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో లోపాలున్నవారికి ప్రభుత్వ సేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న బాలభవితకేంద్రంలో పుట్టుకతో ఏదేని లోపాలున్నవారికి వైద్యసేవలందిస్తున్నామని ఈకేంద్ర వైద్యాధికారి తెలిపారు. కొందరికి వంకరపాదాలు, గ్రహణమొర్రి, తదితర 12లోపాలుంటాయన్నారు. అలాంటి వారికి ప్రభుత్వ బాలభవిత కేంద్రంలో వైద్యసేవలు లభిస్తాయన్నారు. పురిటి బిడ్డల నుండి 18 సంవత్సరాలలోపు వారికి ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. న్యూరల్‌ట్యూబ్ డిఫెక్ట్‌లు, డౌన్‌సింర్డోమ్, గ్రహణమొర్రి, వంకరపాదాలు, పుట్టుకతోనే వినికిడిలోపం, సంక్రమిత కంటిపొర, గుండెసంబంధిత వ్యాధులు, నాడీమండల సమస్యలు, జ్ఞానపరంగా అభివృద్ధిలో ఆలస్యం, మాటలు సరిగా రాకపోవడం తదితర సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో చిన్నపిల్లల వైద్యులు, వైద్యాధికారి, డెంటల్ వైద్యులు, సామాజిక కార్యకర్తతోపాటు మానసికంగా అభివృద్ధిలేని పిల్లలకు విడతలవారీగా సైకాలజిస్ట్ కౌన్సిలింగ్ చేస్తారన్నారు. శారీరక ఎదుగుదల లోపాలున్నవారికి ఫిజియోథెరపి సౌకర్యం కూడా ఉందన్నారు. ల్యాబ్ సౌకర్యంతోపాటు కంటివిభాగం, స్టాఫ్‌నర్సులు కూడా ఉన్నారని, అవసరమైన వారు ఈ బాలభవితకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో..

# 'శ్రీ చైతన్య' ప్రభంజనం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో టాప్ మార్కులతో ఎప్పటిలాగే శ్రీ చైతన్య విద్యా సంస్థలు అగ్రస్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించాయి. సీనియర్ ఎంపీసీ అలాగే బైపిసి ఫలితాలలో 1000 మార్కులకు గాను ఇ.గణేష్ రెడ్డి 990,జె.సర్విక 990, ఎన్.హారిక 990 మార్కులతో టాపర్ గా నిలిచారు. అనంతరం జి.ప్రశాంత్ రెడ్డి 989, కె.దివ్యశ్రీ 989, పి.స్పందన 989, ఎస్.నవీన్ 989 మార్కులతోపాటు 215 మంది విద్యార్థులు 980 కి పైగా మార్కులు, 950కి పైగా 1,120 మంది,2,618 మంది విద్యార్థులు 900కు పైగా మార్కులు సాధించారు.అలాగే జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగం నందు 470 మార్కులకు గాను సి.తన్మయి 466,ఎం.దివ్య శరణ్య 465,జి.జాహ్నవి 465, కె.హంసలేక 465,ఏ.రుషివేంద్ర 465, సి.యశ్వంత్ కుమార్ 465,బి.దివ్యశ్రీ 465, ఏ.నాగ రిషిక 465 మార్కులు తోపాటు,416 మంది విద్యార్థులు 450 కి పైగా మార్కులు,2,416 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారు. అదేవిధంగా బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను కె. అభిజ్ఞ రెడ్డి 434 మార్కులు,టి.హర్షిత 434, వై.జోషిత నాకు 434 వంటి ఉత్తమ మార్కులు,48 మంది విద్యార్థులు 420 పైగా మార్పులు, 381 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించడం జరిగింది. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను,వీరిని ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్లు సుష్మ, నాగేంద్ర, తిరుపతి బ్రాంచ్ ఏజీఎం బీవీ.ప్రసాద్, అలాగే డీన్‌లు కేఎల్ జి.ప్రసాద్, రామ్మోహన్ రావు, శ్రీనివాసరాజు, భాస్కర్, ప్రిన్సిపాళ్ళు అభినందించారు.

## కరుణాకర రెడ్డికి..

# బుద్ధి ప్రసాదించు స్వామి

- గోవులకు పూజలు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** దేవుడితో రాజకీయాలు చేస్తున్న టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు.



ఆదివారం అలిపిరి పాదాల మండపం వద్దనున్న గోకులంలోని గోవులకు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బాలసుబ్రమణ్యం నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గోపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరుణాకర రెడ్డికి పేరులో మాత్రమే కరుణ ఉందని, ఆ మనిషిలో కరుణ ఏ మాత్రం లేదని చెప్పారు. టీటీడీ , హిందుత్వం పై ప్రణాళిక బద్ధంగా దాడి చేసేందుకు అపద్ధపు ప్రచారాలతో గోశాల పరిరక్షణను తెరమీదకు తెచ్చిన మతోన్మాదులు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. టీటీడీ గోశాలలో గోవులు మృతి చెందాయనే అసత్యపు ప్రచారం చేసిన కరుణాకర్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుని ప్రార్థించినట్లు బాలసుబ్రమణ్యం చెప్పారు. భక్తుల మనోభావాలతో చెలగాటమాడవద్దని హితువు పలికారు. వాస్తవాలను దాచి అవాస్తవాలను ప్రచారం చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కరుణాకర్ రెడ్డికి కోడూరు బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, ఎం ఆర్ పల్లి రామచంద్రారెడ్డి, మధుబాబు రఫీ, ఖాజా లక్ష్మి ప్రమోద్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో 'గీతం' విజయకేతనం

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** శనివారం విడుదలైన ఇంటర్మీ డియట్ ఫలితాల్లో స్థానిక భవాని నగర్ లోని గీతం జూనియర్ కళా శాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. జూనియర్ ఎంపీసీలో టి.సాయి పూర్ణ 470 మార్కులకు గాను 466 మార్కులతో టాపర్‌గా నిలిచారు. అలాగే 463,462,461,461,460 మార్కులతో పాటు, 50 మంది విద్యార్థులు 450 మార్కు లకు పైబడి మార్కులు సాధించారు. అదేవిధంగా జూనియర్ బైపీసీ విభాగంలో ఎం రమ్యశ్రీ 440 మార్కులకు గాను 429 మార్కులు తో టాపర్గా నిలిచారు. అలాగే 428,428,424,422 మరెన్నో మార్కులు సాధించారు. అలాగే సీనియర్ నందు ఆర్.చరిత 1000 మార్కులకు గాను 986 మార్కులతో టాపర్ గా నిలిచారు.సి.ఉదయ్ 980 మార్కులు, సీనియర్ బైపీసీలో ఇ.రాజశ్రీ 983 మార్కులు,ఏ.హిమశ్రీ 975 మార్కులు,సీనియర్ సిఈసి విభాగంలో ఎం.అక్షర సాయి శ్రీ 1000 మార్కులకు గాను 969 మార్కులు,మరో ఇద్దరు విద్యార్థులకు 964 959 మార్కులు వచ్చాయి. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత తమ్మినేని వెంకటేశ్వర్లు,కళాశాల ప్రిన్సిపాల్ బివి.గోపీనాథ్,అలాగే అధ్యాపకులు అభినందించారు.

# చెంచు రామయ్య స్ఫూర్తితో ముందుకు నడుద్దాం..

▶ ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దాం.. ▶ ఆదర్శనీయుడు దివంగత నేత మాజీ ఎమ్మెల్యే పొన్నుబోయిన ▶ చెంచురామయ్య 23వ వర్ధంతి సభలో ఎమ్మెల్యే కాకర్ల

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గండిపాలెం రిజర్వాయర్ సాధనకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పొన్నుబోయిన చెంచురామయ్య 23వ వర్ధంతి కార్యక్రమం ఆయన కుమారుడు మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణ పరిధిలోని చంచల బాబు గెస్ట్ హౌస్ నందు ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శ్రీమతి ప్రవీణ దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ప్రియతమ నాయకులు దివంగత నేత మాజీ ఎమ్మెల్యే పొన్నుబోయిన చెంచురామయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ఆదర్శనీయుడు పొన్నుబోయిన చెంచురామయ్య అన్నారు. ఆయన స్ఫూర్తితో కలిసికట్టుగా ముందుకు నడిచి ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. సుమారు 50 సంవత్సరాల క్రితం బీసీ నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొంది మెట్ట ప్రాంతంపై అసెంబ్లీలో గళం విప్పి గండిపాలెం రిజర్వాయర్‌ను సాధించారు అంటే చాలా గొప్ప విషయం అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు క్యాబినెట్‌లోకి రమ్మని ఆహ్వానించిన, నాకు మంత్రి పదవి వద్దు, నేను వరి అన్నం తింటున్నాను, మా ప్రాంత ప్రజలు సంగటి తింటున్నారు. విశాలమైన భూభాగం కలిగినప్పటికీ సాగు త్రాగునీరు లేక అలమటిస్తున్నారు. గండిపాలెం రిజర్వాయర్, నక్కల గండి, బసి నేనిపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని పట్టుబట్టి ఆ కాలంలోనే ఇరిగేషన్ ప్రాజెక్టులో సాధించిన నేతగా రైతన్నల గుండెల్లో స్థిరంగా నిలిచి ఉన్నారని, అటువంటి నేత వర్ధంతిని జరుపుకోవడం, ఆ కార్యక్రమంలో పాల్గొనడం, ఈ సభలో ఆయన కుమారుడు ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన విగ్రహాలను గండిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్టు వద్ద, ఉదయగిరి లోని రింగ్ రోడ్డు పై ఏర్పాటు చేసుకొని ఆయనను స్మరించుకోవాలన్నారు. చెంచురామయ్య తర్వాత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, హయాంలో చెరువులు అభివృద్ధి చెందాయి అన్నారు. ఆ తరువాత ఈ ప్రాంతం వివక్షకు గురైందన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల ద్వారా నియోజకవర్గంలోని రెండు మండలాలకు అరకోరాగా నీరు అందుతుంది, తప్పనిచ్చి మనకు సరైన ప్రాజెక్టులు లేవు అన్నారు. కనీసం త్రాగు నీరు కూడా లేక కొన్ని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిని అధిగమించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నానని, సోమశిల జలాల ద్వారా ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తే తప్ప మంచినీటి సమస్య తీరదన్నారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. మదర్ ప్లాంట్ల వ్యవహారం ప్రారంభ దశలో ఆగిపోయి ఉందన్నారు. వీటన్నిటిని అధిగమించి ఉదయగిరి అభివృద్ధి పదంలో నడవాలి అంటే తెలుగుదేశం జెండా ఉదయగిరి కోటపై రెపరెపలాడుతూనే ఉండాలన్నారు. అంతకుముందు మాజీ జెడ్పి చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ నాటి కాలంలో మా తండ్రి చెంచురామయ్య నేడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మెట్ట ప్రాంతం పై అసెంబ్లీలో గళం విప్పారని, ఉదయగిరి అభివృద్ధి కాకర్లతోనే సాధ్యమన్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సామాన్యుడి వలె



అందరితో కలిసిపోతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రీమతి ప్రవీణ దంపతులకు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో పొన్నుబోయిన చంచల బాబు ఘనంగా సన్మానించారు. టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఎస్ కే రియాజ్ నల్లి పోగు రాజా నల్లి పోగు నరసింహులు శ్రీ కుర్తీ రవీంద్రబాబు, పాముల సుబ్బారాయుడు, ప్రభాకర్ రాజు డేగ మధు యాదవ్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాలులతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో ఆదివారం సాయంత్రం సమయంలో విపరీతమైన గాలులు విచాయి. ఉన్నట్టుండి ఒక్కసారిగా భయంకరమైన గాలులు వేయడంతో రామనాయుడుపల్లి గ్రామంలో చెట్లతోపాటు విద్యుత్ భాలు విరిగిపడ్డాయి. అలాగే మండల పరిధిలో చిరుజల్లులతోపాటు దుమ్ము, ధూళి రావడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడ్డారు. రామానాయుడు పల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు జరుగుతూ ఉండడంతో స్తంభాలు నేలకొరకడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం జరిగింది. దీంతో ఉత్సవాలకు వచ్చినటువంటి బంధువులు, మిత్రులతోపాటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి రామనాయుడుపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరాకు అడ్డంకులు కలిగి ఉన్న వాటిని త్వరగా మరమ్మత్తులు చేపట్టి యధావిధిగా విద్యుత్ సరఫరా కొనసాగించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు. విపరీతమైన గాలులు వేయడం వల్ల మండల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.



## రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలు

▶ నెల్లూరు జిల్లా మూడవ స్థానం కైవసం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ అసోసియేన్ ఆధ్వర్యంలో ఆంధ్ర గోవాలో ఈనెల 12,13 వ తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో నెల్లూరు జిల్లా జట్టు ప్రతిభ కనబరచి మూడవ స్థానాన్ని సాధించింది. ఈ విజయానికి గుర్తుగా జట్టుకు కప్ రూ.5వేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ పోటీలలో మొత్తం 13జిల్లాల జట్లు పాల్గొన్నాయి. వాటిలో అనంతపురం జిల్లా మొదటి స్థానం, పశ్చిమ గోదావరి జిల్లా రెండవ స్థానం గెలుచుకున్నాయి. నెల్లూరు జిల్లా జట్టు మూడవ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు చేతుల మీదుగా ట్రోఫీలు, ప్రైజ్ మనీ బహుమతులు అందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొల్లా సతీష్, రాష్ట్ర అధ్యక్షుడు ఓబులం ప్రసాద్ మాట్లాడుతూ త్వరలోనే అన్ని జిల్లాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో శ్రీవశిష్ట జూనియర్ కళాశాల విజయభేరి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక పుల్లారెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరం నుంచే విద్యార్థిని, విద్యార్థులు చదువులో అంచెలంచలుగా ఎదుగుతూ పట్టణ స్థాయి నుంచి జిల్లా నుండి రాష్ట్రం స్థాయి వరకు తమ ప్రతిభను కనపరచడం విశేషం. ఇటీవల ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఫలితాలు వచ్చిన సందర్భంగా శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలోని మొదటి స్థానాన్ని సంపాదించుకున్న తరుణంలో వారికి అభినందన తెలిపేందుకు ఆదివారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల కరస్పాండెంట్ సురేందర్‌రెడ్డి ఎమ్మెల్యేని శాలవాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మెమెంటోలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతో సాధించలేని ఏమి లేదని వారు తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సురేందర్ రెడ్డిని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు పంచాయతీ అధికారులకు తెలియవా?

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లింపుల విషయంలో ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించవద్దని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసి ఉందని ఈ విషయం గ్రామ పంచాయతీ అధికారులకు తెలియవా అంటూ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.నాగేశ్వరరావు ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రం శ్రామిక భవనం నందు ముత్తుకూరు గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని సిఐటియు అధ్యక్షులు అంకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ హాజరై మాట్లాడారు. పంచాయతి కార్మికుల సమస్యలపై ఆ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి పత్రాలు పంపుతున్నామని తెలియజేశారు. టెండర్లతో నిమిత్తం లేకుండా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి ఏడు మందితో కార్మికుల కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులు, కార్యదర్శులుగా రామయ్య, ఆనందరావు ఎన్నిక కావడం జరిగింది. కోశాధికారిగా మురళి ఎన్నికయ్యారు. ఈ కమిటీని సీఐటీయూ అభినందించిది. ఈ కార్యక్రమంలో జిల్లా




కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, నరసయ్య, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.